ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 10, 2015,
ఇరవై మూడవ సమావేశం, సంపుటం-1, నంబరు-2,

**TUESDAY, THE 10th DAY OF MARCH, 2015,**

**TWENTY THIRD SESSION, VOLUME - 1, NO.2,**

*****

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**మంగళవారం, మార్చి 10, 2015.**

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – ప్రకటన, వాయిదా తీర్మానం
(2) సభా సమక్షంలో ఉంచే పత్రాలు
(3) సభా సమక్షంలో పెట్టే పత్రం
(4) సభా కార్యక్రమం

---

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
# TUESDAY, THE 10th DAY OF MARCH, 2015.

(THE HOUSE ASSEMBLED AT 10.00 a.m.)
( HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

(1) **సభా కార్యక్రమం – ప్రకటన, వాయిదా తీర్మానం ః**

**ANNOUNCEMENT**

MR.CHAIRMAN: I am to announce to the House that on 7th March, 2015, H.E. the Governor was pleased to Address the Members of both the Houses of the Legislature and a true copy of the Address has been laid on the Table of this House.

SRI C. RAMACHANDRAIAH (Assembly Constituency): Sir, I have given Adjournment Motion.

MR. CHAIRMAN: Yes, today, I have received one Adjournment Motion notice.

The Adjournment Motion given notice of by Sri C. Ramachandraiah Garu to discuss the issues relating to the provisions contained in A.P Re-organization Act, including Special Status, allocation of funds from the Central Budget and Financial position of the State etc., has been disallowed.

Mr. Ramachandraiah Garu, Mr. Chandrasekhara Rao and Mr. Appa Rao are also present in the B.A.C. meeting and you have proposed this subject and it was also accepted unanimously.

Sri C. RAMACHANDRAIAH : No, Sir, it was not unanimous. I have given my dissent. మేము అడ్జర్న్‌మెంట్ గురించి చెప్పాము. రెండు నిముషాలు మళ్ళీ చెపుతాను. రాష్ట్రంలో...

MR. CHAIRMAN : But, this subject has been posted to 17th March, 2015. Even in the B.A.C. meeting you have also accepted that after discussion on the drought, this subject would be taken up.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, గవర్నరుగారి ప్రసంగం చూసిన తరువాత, ఈ రాష్ట్రంలో ఎ.పి. రీఆర్గనైజేషన్ యాక్టులో ఉండేటటువంటి ప్రొవిజన్స్‌ను అమలుచేయడంలో, స్పెషల్ స్టేటస్‌కి సంబంధించిన ముఖ్యమైన సబ్జక్టు లేదు. మొత్తం ఆయన ప్రసంగం అంతా చూసినట్లయితే, చాలా డిప్రెషన్ మూడ్‌లో వచ్చింది. ఏమంటే, ఏదో చేద్దాము, సాధిద్దామని. దానికోసమే మేము దీనిని ముఖ్యమైన సమస్యగా మీ ముందుకు తెచ్చాము.

మిస్టర్ ఛైర్మన్ ః ఏదైనా మీరు దీనిని గవర్నరుగారి అడ్రస్‌లో చర్చించవచ్చు.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, ఇది గవర్నరు గారి అడ్రస్‌పై కేవలం ధన్యవాదాలు చెప్పేదే అవుతుంది.

MR. CHAIRMAN : No more discussions on this subject. Anyway, we will discuss this subject during the Governor's Address and even in the Budget Discussion, even under Rule 70, this subject can also be taken up.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, గవర్నరుగారి అడ్రస్‌పైన ధన్యవాదాలు చెప్పి, ఆ మోషన్ పైన చర్చించేది it was only a ritual and it can also be postponed. It can be deferred.

MR. CHAIRMAN : Yes Sir....

శ్రీ సి. రామచంద్రయ్య ః అవును సార్, గవర్నరుగారి అడ్రస్‌లో ఏం ఉంది, అంతా ఆఖరికి చేతులు ఎత్తేశారు.

MR. CHAIRMAN : Mr. Ramachandraiah Garu, you know better than anybody.

SRI C. RAMACHANDRAIAH : No, Sir, it is in the interest of the State anything can be deferred. కాబట్టి, మీరు క్వశ్చన్ అవర్‌ని కూడా పోస్ట్‌పోన్ చేసి దీనిని చర్చించ డానికి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN : I have disallowed. It is posted to 17th March, 2015.

శ్రీ సి. రామచంద్రయ్య ః ఇది రాష్ట్రంలో చాలా ముఖ్యమైన అంశం. ఇంతకన్నా ముఖ్యమైన అంశం మరొకటి ఉందా? We are strengthening the hands of the Government. It is not that we are criticizing the Government. We are strengthening their hands. Then, what is the objection to the Government? Let the Government of India know the importance of this issue. సార్, గవర్నరుగారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే కార్యక్రమాన్ని, మిగతా కార్యక్రమాలు అన్నీ defer చేసి, ఈరోజున ఈ ఇష్యూ తీసుకున్నారనే మెసేజ్‌ని ప్రజలలోకి వెళ్ళనివ్వండి. దీనివల్ల రాష్ట్రానికి మంచే జరుగుతుంది కానీ చెడు జరగదు.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః సార్, మీరు దానిని తిరస్కరించిన తరువాత ఇక ఆ సబ్జెక్టు చర్చకు రాదు. 17వ తారీఖున ఈ సబ్జెక్టు ఉంది కాబట్టి, అప్పుడు మాట్లాడుకుందాం.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, డిస్‌ఎలౌ చేసినంత మాత్రాన, I think it may be a prudence in the Chair's opinion, but it is not prudence for us. మాకు ఆ నిర్ణయం కనిపించలేదు. మాకు prudent నిర్ణయం కనిపించలేదు. ఛైర్మన్‌గారి నిర్ణయం అలాగే ఉండవచ్చు. లేదా ఆయన ఒక కో-ఆర్డినేషన్ క్రియేట్ చేయడానికి తీసుకున్న నిర్ణయం అయి ఉండవచ్చు. నేను దానిని కాదనను. నేను బిజినెస్ అడ్వైజరీ మీటింగ్‌లోనే చెప్పాను. It is such an important issue and even we may also go for Adjournment Motion. ఆ పద్ధతిలోనే మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః అధ్యక్షా, మనం ఎలాగో దీనిని వదిలేసి వెళ్ళిపోవడం లేదు కాబట్టి, 17వ తారీఖున పై సబ్జెక్టును చర్చిద్దాము.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు గవర్నరుగారి అడ్రస్‌లో చెప్పవచ్చు, బడ్జెట్‌కు సంబంధించిన చర్చలో కూడా పై అంశం రావచ్చు. దాని తరువాత 17వ తారీఖున చర్చించవచ్చు. Again this subject was separately listed on 17th March, 2015.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, కేంద్రప్రభుత్వం దీనియొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవలసిన అగత్యం ఉంది కాబట్టి, నేను డిమాండ్ చేస్తున్నాను, లేకపోతే డిమాండ్ చేసి ఉండము. మీరు ఒకసారి గవర్నరుగారి ప్రసంగాన్ని చూడండి. మీరు చదివి ఉంటారు, నేను కాదనను. అందులోని అంశం అంతా డిప్రెషన్‌లోనే ఉంది. ఒక రీఆర్గనైజేషన్‌లో ఉండే ప్రొవిజన్స్, స్పెషల్ స్టేటస్ వస్తే తప్ప, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు అనుకున్న పరిస్థితులను ఇంప్లిమెంట్ చేసే పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదు. అటువంటప్పుడు we are strengthening the hands of the Government. మేము ప్రభుత్వాన్ని కామెంట్ చేయడం లేదు. వాళ్ళ హెల్ప్‌లెస్ కండిషన్‌కి సంబంధించి అందులో బాగా పిక్చర్ ఇచ్చారు. అటువంటప్పుడు మనం బాగా ఫోకస్ ఇవ్వకుండా ఉంటే, కష్టం సార్. We are very particular that the House has to take up the discussion on this subject by allowing adjournment motion.

శ్రీ బి. చెంగల్ రాయుడు : (శాసనసభ నియోజక వర్గం) (మైకు లేకుండా) గవర్నరుగారి ప్రసంగ పాఠంలోని మొదటి 10 పేజీలు....

MR. CHAIRMAN : No more discussions on this subject. The Leader of the Opposition has given his opinion. మీరు మాట్లాడితే అందరూ మాట్లాడతారు...

శ్రీ బి. చెంగల్ రాయుడు : అందరికీ మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి...

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, వాళ్ళు అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి అడగలేదు, అది అడిగింది మేమే. వాళ్ళు అడిగి ఉంటే, వాళ్ళని కూడా మాట్లాడమనండి, మేము కాదనము. డిమాండ్ చేసింది మేము కాబట్టి, మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN : Sir, There is a due procedure. There is a convention and we have to follow the convention. పార్లమెంటులో కూడా రాష్ట్రపతి ప్రసంగం గురించి చర్చ జరిగిన తరువాత మాత్రమే మిగిలిన అంశాలను చర్చకు తీసుకుంటారు. Mr. Ramachandraiah Garu, you are a better known person in this House. You should be like a role model for all of us.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, మాకు అంత ఇంపార్టెన్స్ ఏమీ లేదు. అందులో రూలింగ్ పార్టీకి అపోజిషన్‌ను గుర్తించే పరిస్థితే లేదు.

మిస్టర్ ఛైర్మన్ : నేను గుర్తించాను.

SRI C. RAMACHANDRAIAH : They are in delusion, because they have got majority and they are thinking that all the voters have purchased their ideas. That is the reason why the Government of India has failed. Now, they are knocking the doors of the Opposition Parties. ఆ attitude వద్దు సార్, అది మంచిది కాదు. The State can be reconstructed with the active involvement, participation and co-operation of each and every body in the State. But, it was not possible with only one party. ఆ దిశగా వాళ్ళు పోతున్నారు, తప్పకుండా వాళ్ళు రియలైజ్ అవుతారు. ఎందుకంటే, ఆ ఫలితాలను బట్టి వారు మారతారు. కానీ, మేము అడిగేది మాత్రం దీనిపైన చర్చ జరిగి తీరాలి. Let the Government take note of the importance of this subject.

అసెంబ్లీ, కౌన్సిల్‌లో పై అంశాన్ని ఇంత సీరియస్‌గా తీసుకున్న తరువాత, ఆ రాష్ట్ర పరిస్థితి ఈ విధంగా ఉన్నదనే విషయం కేంద్రానికి తెలియడం వలన వారు కూడా సీరియస్‌గా కన్సిడర్ చేయడానికి అవకాశం ఉంటుంది. కేంద్రంలో కూడా దీనిపైన చర్చలు వస్తున్నాయి. శ్రీమతి సోనియా గాంధీగారు, మన్‌మోహన్ సింగ్‌గారు కూడా చర్చిస్తున్నారు. ఎవరైతే సభలో దీనిని ప్రకటించారో, దీని యొక్క sanctity గురించి వారు కూడా చర్చిస్తున్నారు. కావున దయచేసి ఈ సబ్జక్టుపైన చర్చ చేపట్టేందుకు అనుమతించమని మిమ్మల్ని కోరుతున్నాము.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, సబ్జక్టును చర్చించడం లేదు. ముఖ్యమైన అంశానికి సంబంధించి దీనిపైన వరుస క్రమంలోనో, లేదా జనరల్ ప్రోసీజర్ ప్రకారంగానో, లేక మీరు చెప్పినట్లుగా 17వ తారీఖున చర్చించినందువలన కేంద్రప్రభుత్వానికి గానీ, మన రాష్ట్రంలోని ప్రజలకు గానీ, ఇది సాధారణమైన విషయమే. ప్రత్యేకించి అర్జన్సీతో కూడు కున్నటువంటి, ప్రజలకు సంబంధించినటువంటి, అత్యవసరమైన సమస్య కాదనే మెసేజ్ వెళ్ళడం వలన రాష్ట్రానికి, మన ప్రజలకు, సభకు కూడా సరైనటువంటి గౌరవం ఉండే పరిస్థితి లేదు కాబట్టి, ఇది అత్యంత ప్రధానమైన అంశం. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అనేది ఒక నిర్ణయాత్మకమైన విషయం. కాబట్టి, దీనిని ఈ గౌరవసభ మెజారిటీగా తీసుకుని, మిగతా అంశాలను ప్రక్కకు పెట్టి, దీనిని చాలా సీరియస్‌గా తీసుకున్నదనే అభిప్రాయాన్ని కేంద్రప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలందరికీ కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది కాబట్టి, దీనిని అడ్జర్న్‌మెంట్ మోషన్‌గా అలౌ చేయవలసిందిగా మిమ్మల్ని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది మీకు, మాకు, ప్రజలందరికీ సంబంధించిన సమస్య కాబట్టి, దీనిని ప్రయారిటీని, ఆవశ్యకతను అర్థం చేసుకుని, అందరూ కలిసి చర్చించి కేంద్ర ప్రభుత్వానికి సమష్టిగా ఒక నిర్ణయాన్ని తెలియజేయవలసిన అవసరం ఉంది కాబట్టి, నేను మిమ్మల్ని వేడుకునేది ఏమిటంటే, ఈ వాయిదా తీర్మానాన్ని ఆమోదించడమే కాకుండా, ప్రభుత్వం, ప్రతిపక్షాలు, ప్రజలు అందరూ కలిసి కేంద్రప్రభుత్వం మీద మన యాంగ్జైటీని, అత్యావశ్యకతను, ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను భంగం చేసిన తీరుని మనం స్పష్టం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి, నేను మా తరఫున, అందరి తరఫున ఎల్ఓపి గారు ఇచ్చిన తీర్మానాన్ని సపోర్టు చేస్తూ, మిమ్మల్ని కూడా దీనిని అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఇందులో మా స్వార్థం ఏమీ లేదు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, ఇది చాలా అర్జన్సీతో కూడుకున్నది కాబట్టి దీనిని చర్చించి, ఒక నిర్ణయం తీసుకుంటే, దానిని కేంద్రప్రభుత్వానికి కూడా పంపించడానికి అవకాశం ఉంటుంది. దీనిని చర్చించకపోయినట్లయితే, వారు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే, వారు ఊరు కోరనే భావం కలగకపోతే, రాష్ట్రం నష్టపోతుంది. అందుకని, ఇది మంచి ఇష్యూ. దీనికన్నా మంచి ఇష్యూస్ లేవు సార్. కాబట్టి, మిగతా వాటిని ప్రక్కకు పెట్టి దీనిని చర్చించడానికి అనుమతించండి. It is my humble request. Thank you for giving me this opportunity Sir.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం): అధ్యక్షా, కొన్ని అసాధారణ పరిస్థితులలో కొన్ని అసాధారణమైన పద్ధతులకు పోవలసిఉంటుందనేది నా అభిప్రాయం. రాష్ట్ర విభజనే ఒక అసాధారణ పరిస్థితిలో జరిగింది. ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవడంలో కేంద్రప్రభుత్వం వెనక్కిపోయి, రాష్ట్రప్రభుత్వానికి అన్యాయం చేయడం కూడా ఒక అసాధారణమైన పరిస్థితే. ఈ సమయంలో అంతా సవ్యంగా, సాధారణంగా ఉన్నట్లు, నిదానంగా, మేము తాపీగా చర్చిస్తామనడం ప్రజల యొక్క స్ఫూర్తిని, వారి ఆందోళనను

కరక్టుగా రిఫ్లెక్ట్ చేసినట్లు అవదు. కాబట్టి, ప్రభుత్వం కూడా దీనికి స్పందించి ఒక అసాధారణమైన చర్చ జరపడం ద్వారా స్పష్టమైన సమాచారాన్ని మనం కేంద్రానికి పంపించడం మంచిదని మేము అభిప్రాయపడుతున్నాము. ఎల్ఓపి గారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తమరు ఆమోదించవల సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ నేపథ్యంలో సభ్యులు శ్రీ బి. చెంగల్ రాయుడు గారు తమ స్థానంలో నిలబడ్డారు.)

MR. CHAIRMAN : No, I am not giving mike to anybody. ఫ్లోర్ లీడర్లకి అవకాశం ఇచ్చాను. Mr. Changal Rayudu why you are saying this again and again?

శ్రీ బి. చెంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ప్రస్తుతం ఉన్న పరిస్థితి గురించి నేను కూడా ఒక మాట చెపుతాను...

మిస్టర్ ఛైర్మన్ : పరిస్థితి గురించి శ్రీ సి. రామచంద్రయ్య చెప్పారు కదా?

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, ఈ హౌస్ ఉన్నది మంచి విషయాలు మాట్లాడడానికే కదా?

MR. CHAIRMAN : Nothing will go on record.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, మా సోదరుడికి కన్విన్సింగ్ కెపాసిటీ ఉన్నది. కాబట్టి, మిమ్మల్ని కోరుతున్నారు.

MR. CHAIRMAN: Why I have allowed the Floor Leaders means to give the importance to this item I have allowed, in spite of disallowing the Adjournment Motion given notice of by Mr. Ramachandraiah Garu in my Chamber. Even it was also disallowed in the House. In spite of that, I have allowed the Floor Leaders to speak so that everybody will know about the importance and the significance of this matter. Yesterday, the Leader of the House also mentioned that the Government would consider the proposal given by the Leader of the Opposition and asked to come with a resolution. In that regard, the Floor Leaders also suggested the same thing. The Government is also very flexible, but not so rigid on this subject. They also agreed for adopting a resolution.

ఉ.**10.10**

శ్రీ సి. రామచంద్రయ్య: సార్, ఒక్క విషయం సార్. What is the objection the Government has got?

MR.CHAIRMAN: There are certain conventions.

శ్రీ సి.రామచంద్రయ్య: నేను ఎక్కువ మాట్లాడకూడదు గానీ, ఈ కన్వెన్షన్స్ ఎందుకు సార్? కాల్చడానికా? ఒకప్రక్క రాష్ట్రం ఉడికిపోతోంది. ఈ రోజు రాయలసీమలో 1500 అడుగుల లోతులో బోర్లు వేసినా నీళ్లు పడటం లేదు. అక్కడ కరువొస్తోంది. మన ముఖ్యమంత్రి గారికి చిత్తశుద్ధి ఉంది గానీ, డబ్బుల్లేవు. ఆయన ఇనెబిలిటీ ఆయన చెప్తాడు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు

సీరియస్‌నెస్ అర్థం చేసుకోవడానికి చేసే ప్రయత్నమే తప్ప, ప్రభుత్వాన్ని నిందించాలని గానీ, క్రిటిసైజ్ చేయాలని గానీ మాకుండదు. ఎందుకు వాళ్లు మనకు నిధులివ్వడం లేదు? ఎందుకు మన రిక్వెస్ట్‌లు కన్సిడర్ చేయడం లేదు అన్నదే మా ప్రశ్న.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, వాస్తవానికి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ గారు చెప్పినట్లుగా ఆ విషయంపైన సభ్యులందరికీ ఆసక్తి ఉంది. ఖచ్చితంగా రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు, ఈ రాష్ట్రానికి ఏ విధంగా న్యాయం చేయాలన్న విషయంలో ఇటు అధికారపక్షంతోబాటు, అటు ప్రతిపక్షం వారు గానీ, కేంద్రంలో ఉన్న వారు గానీ ఆలోచిస్తున్నారు. అయితే, ప్రొసీజరు ప్రకారం ఉన్న నియమాల్ని ఫాలో కాకుండా పోతే ఎట్లా? ఆల్‌రెడీ, వారిచ్చిన అడ్జార్న్‌మెంట్ మోషన్‌ని మీరు డిస్ అలౌ చేశారు. ఇమ్మీడియట్‌గా గవర్నర్స్ అడ్రస్ మీద డిస్కషన్ ఉంది. వారు కోరుతున్న అంశం మీద, ఆ చర్చలో కూడా మాట్లాడుకోవచ్చు. రేపు 17 వ తేదీన మళ్లీ చర్చ ఉంది. కావాలంటే ఆ రోజున కూడా మాట్లాడుకోవచ్చు. అలా కాకుండా, డిస్ అలౌ చేసిన అడ్జార్న్‌మెంట్ మోషన్‌ని మళ్లీ చర్చకు తీసుకోవడం కరెక్టు కాదు. ఖచ్చితంగా, రీఆర్గనైజేషన్ యాక్టు ప్రకారం ఈ రాష్ట్రానికి రావాల్సినవి ఏమున్నాయో, అవన్నీ సాధించడం కోసం మేమంతా కృషి చేస్తున్నాం, అందుకు మీరు కూడా మాకు సహకరించండి.

మిస్టర్ ఛైర్మన్ః దయచేసి మీరంతా సహకరించండి.

శ్రీ సి.రామచంద్రయ్యః లేదు సార్..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీల ఫ్లోర్ లీడర్లు మరియు కొందరు సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి ఈ క్రింది ప్లకార్డులు ప్రదర్శించారు.

- ఏపీకి ప్రత్యేక హోదా సీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి – శ్రీ పి.జె.చంద్రశేఖర రావు, సిపిఐ పార్టీ.
- ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలి – శ్రీ సి.రామచంద్రయ్య (కాంగ్రెస్) శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ).
- ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ అమలుచేయాలి – శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి, శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి.
- పోలవరం ప్రాజెక్టుకు వెంటనే నిధులు కేటాయించాలి – శ్రీ మేకా శేషుబాబు.

మిస్టర్ ఛైర్మన్ః చంద్రశేఖర రావు గారూ.. ప్లకార్డులు మన సభలో ప్రదర్శించకండి.

SRI.C.RAMACHANDRAIAH: Sir, the issue is such an important one. Otherwise, we will not stoop for the discussion.

మిస్టర్ ఛైర్మన్ః అందుకే మీరు మాట్లాడారు కదా?

SRI. C.RAMACHANDRAIAH: Sir, this is the first time, we are stooping to the levels in the interest of the State. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఇదంతా చేస్తున్నామే తప్ప, మరొకటి కాదు. (మైకు లేదు)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః ఇంతసేపు ఎందుకు సార్. దయచేసి, డిస్కషన్‌కు అలౌ చేయండి. (మైకు లేదు)

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, దీని మీద ప్రభుత్వానికి అబ్జెక్షన్ ఎందుకు వస్తున్నది? మేం చెబుతున్నదేమిటి – గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు దీని ఇంపార్టెన్స్ తెలియనివ్వండి. దీని సీరియస్‌నెస్ వారిని కూడా తెలుసుకోనివ్వండి. ఆంధ్ర ప్రజలు ఈ విధంగా ఇబ్బందులు పడుతున్నారనేది వారిక్కూడా తెలియనివ్వండి. అదొక్కటే మా ప్రయత్నం తప్ప, వేరే విషయాలేవీ మేము మాట్లాడదల్చుకోలేదు. (మైకు లేదు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, ఇది పెద్దల సభ. పెద్దల సభలో ప్లకార్డులు ప్రదర్శించడం మంచిది కాదు. అందులోనూ వారు పెద్దలు, ఫ్లోర్ లీడర్లు కూడాను. రేపు ఎలాగూ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో చెప్పాలనుకున్న విషయాలు చెబుతారు. ఇదే సబ్జెక్టుపైన అందరూ మాట్లాడతారు.

శ్రీ సి. రామచంద్రయ్యః అలా ఉన్నా కూడా మాకు గుర్తింపులేదమ్మా! (మైకు లేదు)

డా.కామినేని శ్రీనివాస్ః లీడర్ ఆఫ్ ది అపోజిషన్ గారూ, వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ గారూ.. మీరిద్దరూ ఒకే విధమైన ప్లకార్డులు పట్టుకున్నారు. (మైకు లేదు)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః ఫర్వాలేదండీ. మీరు కూడా మాతో కలసిరండి. దూరంగా మాత్రం వెళ్లకండి. (మైకు లేదు)

శ్రీ సి. రామచంద్రయ్యః మీరేం భయపడాల్సిన అవసరం లేదండీ. భయపడే దినాలు కూడా వస్తాయి. కాబట్టి, మీరు అప్పుడే భయపడకండి. (మైకు లేదు)

SRI.M.V.S.SARMA: Sir, we don't practice un-touchability in politics.

శ్రీ సి.రామచంద్రయ్యః మీరు భయపడే దినాలు త్వరలోనే ఉన్నాయి. అప్పుడే భయపడొద్దండీ. (మైకు లేదు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ఇప్పుడు మామూలుగా క్వశ్చన్ అవర్ ఉంది. అది పూర్తయ్యాక, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో ఒకరి తర్వాత ఒకరు మాట్లాడతారు. తప్పకుండా వాళ్లందరికీ మాట్లాడే అవకాశం ఉంటుంది. ఇవాళ గానీ, రేపు గానీ రెండు రోజులూ మాట్లాడొచ్చు. అప్పుడు ఎలాగూ ఈ సబ్జెక్టు డిస్కషన్‌కు వస్తుంది. అలాంటప్పుడు ప్రత్యేకంగా ఇప్పుడే చర్చ ఎందుకు చేపట్టాలి? మీకు ఖచ్చితంగా ఆ అవకాశం వస్తుంది. అప్పుడు దాని గురించి

గట్టిగా డిమాండ్ చేయండి. అలా డిమాండ్ చేసే వాళ్లలో నేను కూడా ఉన్నాను. మేం కూడా అప్పుడు తప్పకుండా మాట్లాడతాము.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః డిమాండ్ చెయ్యాలనే కదండీ ఈ బాధలన్నీ. మీరు ప్రత్యేకంగా డిమాండ్ చేయండి, డిమాండ్ చేయండి అనంటున్నారు. మరి మీరు డిమాండ్ చేయరా? (మైకు లేదు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అదే చెబుతున్నానండీ. మేం కూడా మాట్లాడతాము, మీరు కూడా మాట్లాడండి అని చెబుతున్నాను. ఖచ్చితంగా అందరికీ మాట్లాడే అవకాశమొస్తుంది. (మైకు లేదు)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః ఈ విషయానికి ఇంత అర్జెన్సీ ఉందని చెప్పడానికే మేం మాట్లాడుతున్నామండీ. అంతేతప్ప, మరొక విధంగా కాదు. ఎవ్వరినీ అవమానించడానికి కాదు. విషయానికున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, దాని మీద డిస్కషన్ పెడితే రాష్ట్రానికి మేలు జరుగుతుందేమోనన్న ఆశతో చెబుతున్నామే తప్ప, వేరే విషయం కాదమ్మా. (మైకు లేదు)

(అంతరాయం కొనసాగింది)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః సీఎం గారు కూడా చెప్పారు. నిన్న కూడా మాట్లాడటం జరిగింది. (మైకు లేదు)

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, గౌరవ గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో ఈ విషయాన్ని ప్రస్తావించడానికి, ప్రత్యేకంగా చర్చకు తీసుకుని చర్చించడానికి చాలా తేడా ఉంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః ఒక్క విషయం అధ్యక్షా. ఒక్క విషయం ఆలోచించమనండి. అసలు ఈ విధంగా చేసిందెవరు? దీనికి కారణమెవరు?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః పోనీ ఇది అన్యాయమని మీరైనా చెప్పండి. మేం కూర్చుంటాము. (మైకు లేదు)

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్యః ఏం మాట్లాడతారమ్మా? అదే మాట్లాడటానికైనా మాకు అవకాశమివ్వండి. అడ్డగోలుగా సభ నడిచే రోజులు పోయాయి. (మైకు లేదు)

శ్రీ బి. చెంగల్ రాయుడుః దీని మీద చర్చ జరగనివ్వండి. (మైకు లేదు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడేటప్పుడు మీరు అన్ని విషయాలు మాట్లాడండి. (మైకు లేదు)

MR.CHAIRMAN: If this kind of attitude is continuing I am going to adjourn the House. That's all. Tomorrow, is the last day for the reply on the Governor's Address by the Government.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః పోనివ్వండి సార్. రిప్లైకి ముందు ఇది ఒక యాసిడ్ టెస్ట్ అనుకోండి. If they are sincere, let them come forward. (మైకు లేదు)

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, ఈ సెషన్‌లో దీనికి మించిన సబ్జెక్టు ఏమన్నా రాష్ట్రంలో ఉందా? నిన్న మంత్రి గారు రాయలసీమకు వెళ్లొచ్చారు. వాళ్ల పరిస్థితులు తెలుసుకోమనండి సార్. అక్కడ ఏం చేయాలన్నా ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవు. (మైకు లేదు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, బడ్జెట్‌పై చర్చలో ఆ అంశం చర్చకు వస్తుంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో తప్పకుండా అవకాశం వస్తుంది. అప్రాప్రియేషన్ బిల్లు మీద కూడా చర్చ ఉంటుంది. ఇలా మూడుసార్లు ఆ అంశం చర్చకు వస్తుంది. అలాంటప్పుడు, ఆ చర్చ రాకపోవడమేమిటి! (మైకు లేదు)

శ్రీ బి.చెంగల్ రాయుడుః గతంలో జరిగిన విషయాలు మీరు మర్చిపోయారంటమ్మా? ఇక్కడ (ప్రతిపక్షంలో) మీరు పదేళ్లున్నారు. ఇక్కడున్నప్పుడు మీరు చేసిన రచ్చను మర్చిపోతే ఎట్లా? అక్కడికి (అధికార పక్షంలోకి) పోతూనే మీ కథలు మారుస్తారు. ఇక్కడున్నప్పుడు అన్ని ఆటలూ ఆడలేదా? (మైకు లేదు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. ఇవన్నీ కూడా బాధ కాదా?

(అంతరాయం కొనసాగింది)

MR. CHAIRMAN: The House is not in order. Now, I will adjourn the House for 15 Minutes.

(Then, the House adjourned at 10-16 a.m.)

* * *

**THE HOUSE RE-ASSEMBLED AT 11.51 A.M.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: We had a discussion with the Floor Leaders, Leader of the Opposition…

SRI C. RAMACHANDRAIAH: Sir, we are still persisting our demand that the House has to be adjourned to take-up the discussion on….

MR. CHAIRMAN: It is agreed also that…

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రి గారు చెప్పారు కాని మేము ఒప్పుకోలేదు. ఒకటి సార్. ఇక్కడ మేము ఎందుకు డీవియేట్ కావాలని అనుకుంటున్నామంటే.. It has to be taken note of by the Government of India. వాళ్లు సీరియస్‌గా తీసుకోకపోతే

ఇష్యూ సెటిల్ కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకోవడం లేదని మేము పొరపాటున కూడా చెప్పడం లేదు. They are very serious. కాని, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నా కూడా అక్కడ సీరియస్‌గా తీసుకోవడం లేదు. అందువల్ల కేంద్రం సీరియస్‌గా నోట్ తీసుకోవాలంటే ఇక్కడ పద్ధతి ప్రకారం చేస్తే సరిపోదు. House has to be adjourned.

MR. CHAIRMAN: There was a suggestion from other Floor Leaders also that Government should come up with a convincing Statement so that the matter can be taken-up on Monday instead of Tuesday.

SRI C. RAMACHANDRAIAH: Sir, Government's stand is clear. Umpteen number of times ఆర్థిక శాఖ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు అటువంటి పరిస్థితి ఉందని బయట చెప్పారు. He totally expressed his inability. గవర్నర్ గారి స్పీచ్‌లో ప్రభుత్వ అభిప్రాయాలే ఉంటాయి. దానిలో మొత్తం మీద హెల్ప్‌లెస్‌గా ఉన్నారు.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇంతకుముందు తమ ఛాంబర్‌లో గౌరవ సభ్యులందరూ మాట్లాడినప్పుడు చెప్పాం. It is a very serious issue. Government has also taken it as a very serious issue. We wanted to have a debate on the Floor of the House. దానిలో ఎటువంటి అనుమానం లేదు. If necessary it would be followed by a Resolution అని కూడా క్లియర్‌గా చెప్పాం. కాని, మన రూల్స్ ప్రకారం ఒకసారి అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను disallow చేసిన తరువాత దాని మీద వెంటనే డిబేట్ చేపట్టడమనేది సరైన పద్ధతి కాదు. అదే కాకుండా, ప్రభుత్వానికి కొన్ని ఇబ్బందులుంటాయి. అక్కడ అసెంబ్లీ సమావేశం జరుగుతోంది. ఇక్కడ శాసన పరిషత్తు సమావేశం జరుగుతోంది. డిబేట్ జరగడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. అదే విధంగా, తీర్మానం పాస్ చేయడానికి కూడా ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. We are persistently trying to convince the Government of India to give as much grants as possible. దానిలో ఎటువంటి అనుమానం లేదు. We need cooperation from the opposition also to pursue the matter with the Government of India. దానిలో రెండవ ఆలోచన లేదు. కాకపోతే, time factor. ఇప్పటికిప్పుడే డిబేట్ చేయమంటే సాధ్యం కాదు కదా. ప్రభుత్వం తరఫున డిబేట్ చేయాలంటే ఒక నోట్ మీకు ఇవ్వాలి. ఆ నోట్‌ను సభ్యులందరికి సర్క్యులేట్ చేయాలి. సర్క్యులేట్ అయిన తరువాత డిబేట్ జరగాలి. డిబేట్ అయిన తరువాత రిజల్యూషన్ పాస్ చేయాలి. అంతే కాకుండా, నోట్‌ను తయారు చేయడానికి సరిపడా సమయం కూడా లేదు. గవర్నర్ అడ్రస్ మీద రేపు అక్కడ ముఖ్యమంత్రి గారు రిప్లై ఇస్తారు. బహుశా ముఖ్యమంత్రి గారు ఇక్కడ కూడా రేపు సాయంత్రం రిప్లై ఇస్తారు. ఎల్లుండి బడ్జెట్ ప్రెజెంటేషన్ ఉంది. తరువాత రోజు వ్యవసాయ బడ్జెట్ ప్రెజెంటేషన్ ఉంది. ఈ విధంగా కార్యక్రమాలు కంటిన్యూయస్‌గా ఉన్నాయి కాబట్టి రేపు, ఎల్లుండి డిబేట్ చేయడానికి అవకాశం లేదు. possibility ఉందని మీరు భావిస్తే పోస్ట్ చేస్తే ప్రభుత్వానికి అభ్యంతరమేమి లేదు. వీలైనంత మేరకు చెప్పడానికి ప్రయత్నం చేస్తాం. సోమవారం నూటికి నూరు శాతం possibility ఉంటుంది. లేకపోతే మంగళవారమైనా పోస్ట్ చేయవచ్చు. సోమ, మంగళ వారాలలో ఏ రోజు పోస్ట్ చేసినా డిబేట్‌కు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. ఈ విషయమై ప్రతిపక్ష నాయకునికి ఎంత సీరియస్‌నెస్ ఉందో అంతకంటే ఎక్కువగానే ప్రభుత్వానికి సీరియస్‌నెస్ ఉంది. కంటిన్యూయస్‌గా కేంద్రప్రభుత్వంతో కాంటాక్ట్‌లోనే ఉన్నాం. ఎందుకంటే.. వాళ్లు ఇచ్చే గ్రాంట్సును బట్టి భవిష్యత్తులో మన అభివృద్ధి ఆధారపడి ఉంటుందనేది మనందరికి తెలిసిన విషయమే. అందుచేత, consistently we are pursuing the matter with the Government

of India. ఎప్పుడు అవకాశం ఉంటుందో చూచుకొని ఆ రోజు పోస్ట్ చేస్తే ఆ రోజు మాట్లాడటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. అప్పటివరకు సభ సజావుగా జరగడానికి సహకరించవలసిందిగా ప్రతిపక్షాలను కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ప్రభుత్వం గవర్నర్ గారి స్పీచ్‌కి మించి స్టేట్‌మెంట్ చేయాల్సిన అవసరం లేదు. Already they have made their statement. గవర్నర్ గారి స్పీచ్ మంత్రివర్గం ఆమోదించిందే. దీనికి మించి ఇంకొక స్టేట్‌మెంట్ ఇక్కడ అవసరం లేదు. That can be dispensed with. నేను ఎందుకు చెబుతున్నానంటే.. మేము పర్సనల్‌గా కూడా కొంతమంది కేంద్ర మంత్రులను కలిశాము. వాళ్లల్లో చాలా callous attitude ఉంది. 14 వ ఆర్థిక సంఘం అని అన్నారు. అది పోయింది. బడ్జెట్ అన్నారు. అది కూడా పోయింది. They should feel the pinch. It is not with a begging bowl that we are knocking their doors. ఫెడరల్ రాజ్యాంగంలో ఉన్నటువంటి హక్కు అది. మనది Cooperative federalism. ఇక్కడ నుండి పన్నులు కడుతుంటే నిండుతున్న ఖజానా అది. వాళ్లేమి (కేంద్రం) దయగా మనకు ఇవ్వడం లేదు. పార్లమెంట్‌లో చట్టం చేస్తే is it not enforceable? ప్రధానమంత్రి గారు పార్లమెంట్‌లో చెబితే.. Is it not enforceable? ఇప్పుడు కేంద్రంలో ఉన్న వారు రాజ్యాంగ సమస్యలన్నింటిని సృష్టిస్తున్నారు. మేము ఇక్కడ చెప్పింది enforce కాదు, పార్లమెంట్‌లో ఏమి చెప్పినా దానికి విలువ లేదని కేంద్ర మంత్రులు కాని, ప్రధాన మంత్రి గారు కాని చెప్పమనండి. The people of Andhra Pradesh are not at the mercy of Government of India. రాజ్యాంగపరంగా మనకు హక్కు ఉంది. చట్టం చేశారు. రాజ్యాంగ ప్రకారం క్రియేట్ చేయబడిన సంస్థలు మనకు ఏ ఫండ్స్ రావాలో చెబుతాయి. వాటిని కూడా ప్రక్కన పెట్టి they have supported the division. They are not taking the division into cognizance while making the allocations. ఇది మరీ దారుణం. They should know the seriousness of the issue. అందువల్ల, నేను అడుగుతున్నాను కాని ప్రభుత్వాన్ని ఎటువంటి పరిస్థితులలో కూడా ఇబ్బంది పెట్టాలని కాదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక సమస్యల గురించి పూర్తిగా తెలుసు. రామకృష్ణుడి గారి చేతులు కట్టేసినట్లుగా ఉందని మొన్న ముఖ్యమంత్రి గారే అన్నారు. ఆ పరిస్థితి ఉండవచ్చు. నేను కాదనను. మమ్ములను కూడా మా పాత్రను పోషించనివ్వండి. గత గవర్నరు గారి స్పీచ్‌లో inclusive development అని అన్నారు. ఈసారి స్పీచ్‌లో కూడా అదే చెప్పారు. Why are you isolating the political parties in Andhra Pradesh as BJP is doing it in Centre? You will meet the same fate as they are facing now. ఐదు ఆర్డినెన్స్‌లు ఇచ్చి కూర్చున్నారు. అవి పాస్ కాక చేతులెత్తేసి కూర్చున్నారు. నేను అందుకే చెప్పాను. This State has to be reconstructed, if at all it needs reconstruction, with the cooperation and participation of every Andhra gentleman. అన్నీ చేయగలమని వీళ్లు అనుకుంటున్నారు కాని, వారికి వచ్చిన సింపిల్ మెజార్టీతో సాధ్యం కాదు. Do you think that your thoughts are being bought by everybody? రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఈ ప్రభుత్వ ఆలోచనా విధానాలను ఒప్పుకుంటున్నారనుకుంటున్నారా? అప్రిషియేట్ చేస్తున్నారని అనుకుంటున్నారా? కాదు. That is not the way. ప్రతిపక్షాల సహకారం తీసుకోండి. మాకు కూడా బాధ్యత ఉంది. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ప్రయత్నంలో మేము లేనే లేము. కనీసం ఒక్క మాట అయినా ప్రభుత్వం గురించి కామెంట్ చేస్తే దానిని రికార్డుల నుండి తొలగించండి. నేను పార్లమెంట్‌లో 11 సంవత్సరాలు ఉన్నాను కాబట్టి కేంద్రప్రభుత్వాన్ని ఏ విధంగా mould చేయాలన్నది తెలుసు. అందువల్ల నేను ఇంత ప్రాకులాడుతున్నాను కాని ఒక ఎస్టాబ్లిష్డ్ ప్రొసీజర్‌ను డీవియేట్ చేయాల్సిన అవసరం లేదు.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, we are very serious about our revenues. We are serious about the revenues coming out of the Government of India. దానిలో రెండవ ఆలోచన లేదు. ప్రతిపక్షాలను కూడా సహకరించమని కోరుతున్నాము. గతంలో ప్రెస్ మీడియాను ఉద్దేశించి ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడే అవసరమైతే ప్రతిపక్షాలను కూడా తీసుకెళ్లి కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. Still pursuing the matter. దానిలో రెండవ ఆలోచన లేదు. ప్రతిపక్షాలు చెప్పవలసినవి, ప్రభుత్వం చెప్పవలసినవి రేపు డిబేట్ పెట్టినప్పుడు డీటైల్డ్‌గా మాట్లాడుకోవచ్చు. అదే విధంగా, పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ, మా పార్టీ, మిగతా పార్టీలున్నాయి. పార్లమెంట్‌లో, బయట కూడా మేము పర్స్యూ చేస్తున్నాం. వారు కూడా పరుస్యూ చేయవలసిన అవసరం ఉంది. యూపీఏ-2 లోనే ఇవన్నీ వచ్చాయి కాబట్టి వాళ్లు కూడా కేంద్ర ప్రభుత్వంలో పరుస్యూ చేస్తున్నారు. అయితే, కొంత సమయం వేచి చూడాలి. మన రాష్ట్రానికి సంబంధించిన హౌస్‌లు కాబట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి లెజిస్లేటివ్ బాడీస్ ఏవైతే ఉన్నాయో అవి కూడా పరుస్యూ చేయవలసిన అవసరముంది. డిబేట్ చేయవలసిన అవసరముంది. అవసరమైతే రిజల్యూషన్ కూడా పాస్ చేయవలసిన అవసరముంది. దానికి కూడా ప్రభుత్వం ఏమీ వెనుకకు పోవడం లేదు. ఇవన్నీ కూడా చేద్దామనే అంటున్నాం. కాకపోతే, we need some time. కంటిన్యూయస్‌గా బిజినెస్ అక్కడా, ఇక్కడా కూడా ఉంది. మధ్యలో సెలవులు ఉన్నాయి కాబట్టి సోమవారానికి పోస్ట్ చేయమని కోరుతున్నాను. సోమవారం డిబేట్ చేద్దాం. ప్రతిపక్షాల అభిప్రాయాలు వినండి. ప్రభుత్వ అభిప్రాయాలు కూడా విన్న తరువాత కలెక్టివ్‌గా అవసరమైతే ఒక రిజల్యూషన్ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిద్దాం. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు.. ప్రతిపక్షాలు, రూలింగ్ పార్టీ సభ్యులు అందరం కలసి ఢిల్లీ వెళ్లి పరుస్యూ చేద్దాం. దానిలో ఎటువంటి అనుమానం లేదు. We need your cooperation to get more funds from Government of India.

మ. 12.00

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, గత 8 నెలల క్రితం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ చట్టాన్ని అమలుచేసేటటువంటి విషయంలో, రాష్ట్ర పునర్వవస్థీకరణ చట్టంలో మనకు ఇచ్చినటువంటి హామీలను అమలుచేసేటటువంటి విషయంలో గత 6 నెలలుగా గౌరవ సభానాయకులు ఏమి చెబుతూ వచ్చారో ఇప్పుడు కూడా అదే విషయాన్ని చెబుతున్నారు. సమస్య ఏమిటంటే, ఇటీవల కేంద్రప్రభుత్వ బడ్జెట్‌ను విడుదలచేశాక ప్రత్యేకహోదాను రాయలసీమకుగానీ, ఉత్తరాంధ్రకుగానీ ప్రత్యేక ప్యాకేజీలో రూ. 50 కోట్లు చొప్పున ఇచ్చిన తరువాత ఈ సమస్య తీవ్రత ప్రతివ్యక్తియొక్క దృష్టికి వెళ్లి రాష్ట్రంలో మరియు కేంద్రంలో అక్కడా ఇక్కడా కలిపి ప్రభుత్వాలు నడుపుతోన్న నేపథ్యంలో వీరు రాజీపడుతున్నారేమోనన్న సందేహం కూడా ప్రజల్లో కలిగింది. ఈ సందేహాన్ని దూరంచేయకుండా సాధారణమైనటువంటి చర్చల్లో భాగంగా ఈ అంశాన్ని పోస్టింగ్ చేయడం, తీర్మానాన్ని ఆమోదించడం అనే అంశాలకు పరిమితం చేయకుండా, నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేసేదేమిటంటే, ఖచ్చితమైనటువంటి ఒక కార్యాచరణ ప్రణాళికతో అవసరమైతే గౌరవ ముఖ్యమంత్రిగారితో సభానాయకులు సంప్రదించైనా సరే ఒక యాక్షన్‌ప్లాన్‌ను తయారుచేయాలి. రాష్ట్రప్రజలకు ఈ ప్రభుత్వం ఏదైతే వాగ్దానం చేసిందో లేదా చట్టంలో పేర్కొన్నదో వాటిని అమలుచేయడం కోసం ప్రజల్లో ఒక విశ్వాసాన్ని కలిగించడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైంది. “అలా కాదు, విఫలం కాలేదు, మేము సాధించి తీరుతామనే ఒక అభిప్రాయాన్ని ప్రభుత్వం, ప్రతిపక్షం, రాజకీయపార్టీలు కలిసి ప్రజలకు ఇవ్వవలసినటువంటి అవసరాన్ని దయచేసి ప్రభుత్వం మరియు సభానాయకులు గుర్తించాలని”, అలా గుర్తించనటువంటి నేపథ్యంలో ప్రజలకు

ప్రాతినిధ్యం వహిస్తూ ప్రతిపక్షంలో మా పాత్రను మేము నిర్వహించక తప్పదని నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: అధ్యక్షా, ఈ అంశంపై చర్చ మొదలుపెట్టి మీరు అందరితో మాట్లాడిస్తే.....

మిస్టర్ ఛైర్మన్: చర్చ అనేది ఇస్యూపైన కాదు. They are expressing the concern and everybody wants the answer.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, చర్చ అలవ్ చేయకపోయినా ఒకటి, రెండు పాయింట్లపై చర్చ జరుగుతోంది. అలావద్దని మేము అనడంలేదు కానీ, it is not good sign. రెండవ విషయం, మేము నిర్లక్ష్యంగా ఉన్నామనే భావనను సభ్యులు చెప్పడం సరైంది కాదు. We are very serious.

శ్రీ సి.రామచంద్రయ్య: మీరు పొరపాట్లు గురించి కూడా చెప్పలేదు.

శ్రీ యనమల రామకృష్ణుడు: మేము విఫలం అవుతున్నట్లు గౌరవసభ్యులు శ్రీ చంద్రశేఖరరావు గారు చెప్పారు. మేము విఫలం కాలేదు. మేము నిరంతర పోరాటం చేస్తూనే ఉన్నాము. మా భాగస్వామ్య పక్షం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ, న్యాయపరంగా మన రాష్ట్రానికి రావలసినటువంటి వాటి కోసం కంటిన్యూగా మేము పోరాడుతూనే ఉన్నాము. మేము విఫలం అయ్యే ప్రశ్నే ఉత్పన్నం కాదు. కాబట్టి మీరు ఈ అంశంపై చర్చను చేపట్టండి. మేము చెప్పదలచుకున్న అన్ని విషయాలను ముఖ్యమంత్రిగారు లేదా మంత్రిగారు ఇచ్చే సమాధానం ద్వారా చెబుతాము. సభ్యులు అడిగే కార్యాచరణ ప్రణాళిక మరియు వారు వేసే ప్రతి ప్రశ్నకు మేము తప్పకుండా సమాధానం చెబుతాము. ఆ అంశాన్ని సభలో పోస్ట్ చేసినపుడు తప్పకుండా మేము జవాబు చెప్పడం జరుగుతుంది. మిగిలిన అంశాలపై చర్చను చేపడితే బాగుంటుందని నేను తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ బి.చెంగల్ రాయుడు: అధ్యక్షా, ఆలస్యమైతే ఆ అంశం యొక్క ప్రాముఖ్యత తగ్గుతుంది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయి. ఆ అంశాన్ని ఈరోజే చర్చిస్తే బాగుంటుంది. పార్లమెంటులో మన తరపున వాదించేవారు కూడా ఉన్నారు. పార్లమెంటు సమావేశాలు పూర్తయ్యాక ఆ అంశంపై చర్చ చేపడితే ఏమి ప్రయోజనం? We are strengthening the hands of the MPs of TDP, Congress and BJP in the larger interest of the State only.

MR. CHAIRMAN: The Leader of the House is also telling. We have already listed it in the business. The item was posted on Tuesday. Everybody agreed to take up this issue for discussion on Monday also. We cannot have varied conventions. గవర్నరుగారు మరియు రాష్ట్రపతిగారి ప్రసంగాలపై సభలో చర్చ చాలా ముఖ్యం. ఇవన్నీ పూర్తయిన తర్వాతనే ఆ అంశాన్ని టేకప్ చేద్దామని మనం అనుకున్నాము. దాని ప్రకారం వచ్చే సోమవారం చర్చను చేపడదామని అనుకున్నాము. There was a consensus in Business Advisory Committee meeting. Let us find out the meeting point, not the breaking point. Everybody expressed their concern including the Government,

including the Ministers, Leader of the Opposition and Leader of the House. This is enough. మనం సరైన పరిష్కారం గురించి ఆలోచించాలి.

శ్రీ సి.రామచంద్రయ్య: ఇంతవరకూ మా ప్రవర్తనలో బ్రేకింగ్ పాయింట్‌కు వెళ్లామా? Have you ever noticed it? ఆ విధంగా ఎప్పుడూ చేయలేదు. The situation warrants it.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు బ్రేకింగ్ పాయింట్‌కు ఎప్పుడూ రాలేదని అంటున్నారు. మీటింగ్ పాయింట్‌కు రావాలని నేను వారికి మనవిచేస్తున్నాను. వారు మీటింగ్ పాయిట్‌కు వస్తే మనం చర్చించుకోవచ్చు.

మిస్టర్ ఛైర్మన్: నేను అదే చెబుతున్నాను. సోమవారమే మీటింగ్ పాయింట్.

SRI C.RAMACHANDRAIAH: When the Chair considers our request, that is the meeting point.

MR. CHAIRMAN: There is a conscience also. We have been maintaining since 2007. మనం ఒక పద్ధతి ప్రకారం, ప్రొసీజర్ ప్రకారం కొన్ని విలువలను దృష్టిలో పెట్టుకుని సభలో చర్చను చేపడుతున్నాము. అందుకే మనం ఈ అంశంపై సభలో చర్చించడానికి అన్ని గంటల సమయం ఇచ్చాము. ఆ సమయం సరిపోతుంది. Let us try to understand the issue also. They have agreed for discussion, debate. Decision and resolution will go to Delhi. ఇంకా ఏదైనా కావాలంటే చేసుకోవచ్చు. ఇంతటితో అయిపోదు కదా? Parties can take a decision outside the House. You can discuss the decision, but don’t impose. The decision taken by the T.D.P. i.e., ruling party, I respect them. Because, they have every right to discuss it in their party forum. ఈ అంశంపై మా కార్యాలయంలో జరిగిన మీటింగులో చర్చించి మనం ఒక అగ్రిమెంటుకు కూడా వచ్చాము. Ramachandraiah garu, I can understand.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, దయచేసి మీరు క్షమించాలి. ఈ తీర్మానాన్ని మూవ్ చేసే అవకాశముందని బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలోనే నేను మీకు చెప్పాను. దీనిపై ఇన్ని రాజకీయపార్టీలు మనవిచేస్తుంటే, మీరు ఎందుకు కన్సిడర్ చేయరు?

MR.CHAIRMAN: No we have listed Governor’s Address, Budget, Agriculture Budget and etc., each one of them has their own priority. The Constitutional priorities are there. We can’t ignore Constitutional practices also. మనం ముందుగా మంగళవారం నాడు ఆ అంశాన్ని చర్చిద్దామని అనుకున్నా, వచ్చే సోమవారానికి మార్చుకున్నాం కదా? మీకు పార్లమెంటులో పనిచేసిన అనుభవం కూడా ఉంది కదా?

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, రాష్ట్రం మునిగిపోతుందని ట్రెజరీ బెంచెస్‌లో ఒకప్రక్క బాధపడుతుంటే, గవర్నరు గారికి కృతజ్ఞతలు చెప్పకుంటే గవర్నరుగారు ఏమైనా బాధపడుతున్నారా? ఈ అంశాన్ని దయచేసి ఒకరోజు వాయిదా వేయండి సర్.

MR.CHAIRMAN: My anxiety is that you should maintain certain practices.

SRI C.RAMACHANDRAIAH: Sir, not at the expense of the development of the State.

మిస్టర్ ఛైర్మన్: నేను అర్థంచేసుకోగలను. మీరు బాగానే చెప్పారు. నేను కూడా ఒప్పుకున్నాను కదా?

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, మీరు మాత్రమే కాదు, అక్కడ వారు కూడా ఒప్పుకోవాలని మేము కోరుకుంటున్నాను. ఛైర్ ఒప్పుకున్నప్పటికీ అక్కడ వారు ఒప్పుకోవడం లేదే?

MR.CHAIRMAN: Speaker will also come and I also will come. We will put pressure and make them to realize.

మ. **12.10**

శ్రీ సి. రామచంద్రయ్య : నేను మళ్లీ చెబుతున్నాను. There is a move that this concept of special status is being abolished మేము ఎందుకింత ప్రాకులాడుతున్నామంటే, ప్రత్యేక హోదా వస్తేనే టాక్స్ ఇన్సెన్టివ్స్ వచ్చి ఇండస్ట్రీలు పెట్టడానికి వస్తారు. లేకపోతే రాలేరు. మనకున్న 13 జిల్లాలు వ్యవసాయం మీద ఆధారపడినవే. పరిశ్రమలు లేవు, మౌలిక వసతులు లేవు, ఐ.టి. సెక్టార్ లేదు. ఇవన్నీ రావాలంటే మనం ఇన్సెన్టివ్స్ ఇవ్వాలి కదా! నేను వేరే ఏమైనా మాట్లాడితే అనండి. ప్రభుత్వానికి సపోర్టుగానే మాట్లాడుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: అందువల్లే వారు కూడా ఒప్పుకున్నారు. At least even today let us agree with me. Your strength, your politeness, party view will be more effective. Everybody also agrees.

శ్రీ సి. రామచంద్రయ్య : అయినా రిజల్ట్ ఏముంది సార్? వీళ్లకు అర్థం కాలేదేమో! నేను మళ్లీ చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం స్పెషల్ స్టేటస్‌ను తీసేస్తున్నది. అది పోయిన తరువాత సంవత్సరానికి పదివేల కోట్ల గ్రాంట్ రాకుండా పోతుంది. ఇది మామూలు ఇష్యూ కాదు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. స్పెషల్ స్టేటస్ రాకుంటే ఇండస్ట్రియల్ ఇన్సెన్టివ్స్ రావు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ జరగదు. ప్రభుత్వానికి రెవెన్యూ తగ్గిపోతుంది. అందువల్ల మేము బాధపడుతున్నాము.

శ్రీ పి. మాణిక్యాల రావు : రాష్ట్రంలోని రాజకీయ పార్టీల ద్వారా ఎన్నికైనవారే కాకుండా ప్రతి పౌరుడు కూడా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలనే కోరుకుంటున్నారు. అందరి కోరిక ఇది. దీనితోపాటు ఇక్కడ కొంత చర్చ జరగవలసిన అవసరం ఉన్నది. పోలవరం ప్రాజెక్టు ఈ రాష్ట్రానికి గుండెవంటిది, పోలవరం లేనిదే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదు అని అనుకున్న పరిస్థితులలో కూడా ఇప్పుడు మాట్లాడే సదరు నాయకులు ముంపు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడానికి ముందుకు రాలేకపోయారు. అదే నరేంద్రమోడి సర్కారు ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన 16 గంటలలోపే .......

శ్రీ సి. రామచంద్రయ్య : ఆయనకు చరిత్ర తెలిసినట్లు లేదు అధ్యక్షా. కొంచెం చరిత్ర తెలుసుకోమనండి. లేకుంటే వారి మంత్రులతో మాట్లాడమనండి. దానిని మూవ్ చేసిది యు.పి.ఎ. ప్రభుత్వం. తెలియకుంటే మాట్లాడమనకండి.

(అంతరాయం)

చట్టం చేశాక రూల్స్ ఫ్రేమ్ చేయడం పెద్ద ఇష్యూనా? మేము రూల్స్ ఫ్రేమ్ చేశామని ఇప్పుడు గొప్పగా చెబుతున్నారు, అసలు రూల్స్ ఫ్రేమ్ చేసింది మేము.

శ్రీ పి. మాణిక్యాల రావు ః ఈ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. మీ భాష, భావం సరైనది కాదండీ.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) ః సార్, ఒక్క నిముషం నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: Mr. Prabhakar I know your mind. Please, sit down. Let us not go into the debate.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః ఎల్.ఓ.పి. గారు రెండు సీరియస్ కామెంట్స్ చేశారు.

MR. CHAIRMAN: Let us not go into the debate.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః క్లారిటీ ఉండాలి. దీనిని సోమవారానికి పెట్టడం వల్ల what we are going to get. నేను మిమ్మల్నే సపోర్ట్ చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః అవసరం లేదు. ఇది agreeable point. ఎవరూ రిజెక్ట్ చేయరు. All wise people are there and all committed people are also here. I think we will take this on Monday positively. Now, if you want it, we will suspend Question Hour. We will take this subject on Monday at 10-00 a.m. Now, all the Questions are postponed.

**Item No. II**

All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

(2) **PAPERS LAID ON THE TABLE OF THE HOUSE:**

1. A copy in each of the Annual Statement of Accounts of the Transmission Corporation of Andhra Pradesh Limited for the years 2012-13 and 2013-14, as required under Sections 619-A(3)(b) of the Companies Act, 1956.

2. A copy of the 13th Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2012-13, as required under Sections 617, 619 & 619-A of the Companies Act, 1956.

3. A copy of the 13th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2012-13, as required under Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956.

4. A copy of the Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2012-2013, as required under Section 619-A of the Companies Act, 1956.

5. A copy in each of the Annual Reports of the Andhra Pradesh Power Development Company Limited for the years 2012-2013 and 2013-2014, as required under Section 619-A of the Companies Act, 1956.

6. A copy of the 14th Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2013-14, as required under Sections 617, 619(1), 619-A(1)(a) and 619-A(3) of the Companies Act, 1956.

7. A copy of the 14th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2013-14, as required under Sections 617, 619(1), 619-A(1)(a) and 619-A(3) of the Companies Act, 1956.

8. A copy of the 43rd Annual Report of the New & Renewable Energy Development Corporation of Andhra Pradesh Limited for the year ended 31st March, 2012, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

9. A copy of the 31st Annual Report of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 2009-10, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

(2) **సభాసమక్షంలో పెట్టే పత్రం ః**

**Item No. III**

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 9th March, 2015 is placed on the Table.

**(4)సభా కార్యక్రమం**

శ్రీ సి. రామచంద్రయ్య ః లేదు సార్. ఈ పద్ధతిలో మేము సభను నడవనివ్వము. We never allow the House to run in this way. అంతకన్నా ముఖ్యమైన ఇష్యూ ఏమైనా ఉందా? మేమేమైనా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నామా? ఎవరినీ మేము ఇబ్బంది పెట్టడం లేదు. ప్రభుత్వానికి రావలసిన నిధులు తీసుకురావడానికి మేము మాట్లాడుతున్నాము. ఇది చాలా ముఖ్యమైన అంశమే కదా? ఆర్థిక మంత్రి గారికి తెలుసు. ఈ అంశం మార్చి 31లోపల జరగాలి. చాలా క్రిటికల్‌గా ఉన్నది.

MR. CHAIRMAN: That is why our priority is to take this subject on Monday by suspending the Question Hour. You want the co-operation of everybody or else you want to go alone.

శ్రీ సి. రామచంద్రయ్య ః ఇంతమంది రాజకీయ పార్టీల వాళ్లం మాట్లాడుతున్నాము. మేము ఎలోన్‌గా ఎక్కడున్నాము? ఇంతమంది మాట్లాడుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ః ఈ సభకు కొన్ని స్టాండర్డ్స్ ఉన్నాయండీ.

SRI C. RAMACHANDRAIAH: We are prepared to stoop to any level for this purpose.

(ఈ దశలో శ్రీ సి. రామచంద్రయ్య "ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలి" అంటూ తమ స్థానంలో లేచి నిలబడి ప్లకార్డును ప్రదర్శించసాగారు.)

(శ్రీ పి. జె. చంద్రశేఖర రావు తమ స్థానంలో లేచి నిలబడి "ఏ.పి.కి ప్రత్యేక హోదా, సీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి– సి.పి.ఐ" అంటూ ప్ల కార్డును ప్రదర్శించసాగారు.)

MR. CHAIRMAN: But, not on the Floor of the House.

SRI C. RAMACHANDRAIAH: Sir, what is the alternative left over?

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఎల్.ఓ.పి. గారు చాలా హార్డ్ లాంగ్వేజి మాట్లాడడం కరక్ట్ కాదు. Otherwise, we don't allow the House to function అంటే ఇది చాలా సీరియస్ ఇష్యూ.

SRI C. RAMACHANDRAIAH: Sir, I am repeating it very seriously. Nothing is more important than getting the funds from the Government of India.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షుల వారే నిర్ణయం తీసుకోవాలి. అధ్యక్షుల వారు నిర్ణయం తీసుకున్న తరువాత పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో వేరే ఆప్షన్లు ఉంటాయి. ఆప్షన్లను ఉపయోగించుకోవాలి తప్ప సభ జరగకుండా ఆపుచేస్తామంటే ఎలా? This House belongs to everybody.

SRI C. RAMACHANDRAIAH: For this purpose, we are prepared. Let the Chair take any decision.

శ్రీ యనమల రామకృష్ణుడు : గవర్నర్ అడ్రస్ మీద డిబేట్ చేయండి. గవర్నర్ అడ్రస్ మీద రిప్లై చెప్పినప్పుడు మాట్లాడతాము. కావాలంటే రెండవసారి కూడా చెబుతాము.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు రిప్లై ఇవ్వరు అని కాదు. రిప్లై బయట కూడా ఇచ్చారు. మాకు తెలియనిది కాదు. మీ hands strengthen చేస్తామంటే కూడా మాకు అవకాశం ఇవ్వకపోతే ఎలా?

SRI YANAMALA RAMAKRISHNUDU: We are confident that we will get something from the Government of India. ఏ సహాయం వస్తుందనేది మేము చెబుతాము. అందుచేత మీరు .....

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, 5వేల కోట్లు వస్తాయని అనుకుంటే కేవలం వంద కోట్లు ఎంగిలిమెతుకులు విసిరినట్లు విసిరారు. ప్రభుత్వం ప్రెజర్ పెట్టకపోతే కేంద్రం నుండి మనకు కావలసినవి రావు. ప్రభుత్వం వారు భయపడుతున్నారు, జంకుతున్నారు. మీ ఇబ్బందులు మీకున్నాయి. కాబట్టి మమ్మల్ని వదిలేయండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : వదిలేస్తాము. మీ పార్టీ అక్కడ పార్లమెంట్‌లో ఉంది.

శ్రీ సి. రామచంద్రయ్య : నిన్న రాజ్యసభలో ఏమైందో చూశాము కదా! ప్రభుత్వానికి వ్యతిరేకంగా వందకు పైగా సభ్యులున్నారు. కాబట్టి మా సపోర్టు తీసుకోమని చెబుతున్నాము.

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, కేంద్రప్రభుత్వం గిచ్చినట్లు చేస్తున్నది, రాష్ట్రప్రభుత్వం ఏడ్చేటట్లు చేస్తున్నది, ప్రజలకు కన్నీళ్లు వస్తున్నాయి.

MR. CHAIRMAN: Consensus is for Monday discussion. నేను చెప్పేదేమంటే, మనం ఏదో ఒక రీచింగ్ పాయింట్‌కు రావాలి. అప్పుడు అందరం కలిసి ఢిల్లీకి పోగలగుతాము. మీరో పక్క, వాళ్లు ఒక పక్క అంటే ఎలా?

SRI C. RAMACHANDRAIAH: Sir, with utmost humility I am asking, where is the consensus?

డా. కామినేని శ్రీనివాస్ ః అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులకు నేను చెప్పేదేమంటే, ఈ సభలో ఎప్పుడూ అర్థవంతమైన చర్చలు జరుగుతాయి. అందుకు మీకు, ప్రతిపక్ష సభ్యులకు క్రెడిట్ దక్కుతుంది. మిగిలినచోట ఈ విధంగా లేదు. బెంచీలు ఎక్కడం మనం చూస్తున్నాము. కానీ, ఈ సభకు ఒక విలువ ఉన్నది. ఆ విలువను కాపాడుతున్నారు. రెండవది ఇష్యూ రెయిజ్ చేసినప్పుడు సమాధానం కావాలి కదా! అందుకు మేము ప్రిపేర్ అవడానికి సమయం అడుగుతున్నాము. పైగా చంద్రశేఖర్ గారు సి.ఎమ్. గానీ, లీడర్ ఆఫ్ ది హౌజ్ గానీ సభకు వస్తే అప్పీల్ చేస్తామని అన్నారు. సభా నాయకులు వచ్చారు. అప్పీల్ చేశారు. ఇంకా ఈ అంశాన్ని సాగదీయడం న్యాయం కాదు.

శ్రీ సి. రామచంద్రయ్య ః ప్రభుత్వం సమాధానం చెప్పే necessisty లేదు సార్. We know the mind of the Government. రెండవది మేము బెంచీలు ఎక్కము అని మంత్రి గారు అన్నారు. If we drive to that level we are prepared to that.

మిస్టర్ ఛైర్మన్ః మంత్రిగారు చెప్పేదేమంటే ఎక్కడో జరుగుతుంది కానీ, ఇక్కడ ఆ విధంగా జరగదు. ఈ సభ ఒక స్థాయి, పద్ధతి ప్రకారం జరుగుతుంది. గత 8 సంవత్సరాల నుండి ఈ సభలో నియమాలను ఖచ్చితంగా పాటిస్తున్నాము. మంత్రిగారు కూడా అదే ఉద్దేశంతో అన్నారు. మనం దానిని మెయింటెన్ చేయాలి. అందరం కలసి ఢిల్లీకి వెళ్లాలనుకున్నప్పుడు సోమవారం అయితేనే ఒక meeting point అని నేను అన్నాను. That is still my decision.

శ్రీ సి. రామచంద్రయ్య ః ఢిల్లీకి వెళ్లాలని నేను డిమాండ్ చేయడం లేదు సార్.

శ్రీ ఎమ్.వి. ఎస్. శర్మ ః ఢిల్లీకి వెళ్లాలని నేను అనడం లేదండీ. ఢిల్లీనే ఇక్కడకు రావాలని అంటున్నాము. Don't care for Andhra Pradesh. కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి రాష్ట్రమంటే పీసమెత్తు గౌరవం లేదు. మునిగిపోయిన గ్రామాలిచ్చాము ఉరిపోసుకు చావండి అని అన్నారు. ఏం మర్యాదండీ అది? ఆంధ్రప్రదేశ్ అంటే అసలు మర్యాద లేకుండా ఉంది. మేము ఢిల్లీ వెళ్లి ఎవరిని అడుక్కుంటామండీ? ఢిల్లీనే ఇక్కడకు రప్పించే పని చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ః సోమవారం చర్చలో ఇవన్నీ వస్తాయి. దయచేసి వినండి. We cannot break the conventions. లేకపోతే ఇదొక ఇష్యూ క్రియేట్ చేసినట్లు అవుతుంది. ఇక్కడ మనకంటూ ఒక పద్ధతి ఉంది. దాని ప్రకారం నడుచుకుందాం.

మ. **12.20**

శ్రీ సి.రామచంద్రయ్యః కన్వెన్షన్ తప్పితే ఇక్కడ నష్టపోయేది ఏంటి సార్? రాష్ట్రం నష్టపోతోందని, దానికోసం ఫైట్ చేసేదానికన్నా ఇంక మనం చేసే పనేముంది ఇక్కడ? నేను ముందే చెప్పాను. అప్పుడు ఆర్థికమంత్రిగారు లేరు. Sir, they should know the seriousness of the problem and should not deviate from the established practices. They should note it down.

MR. CHAIRMAN: That is the reason why I said as a Chairman I will come and the Speaker Dr. K. Siva Prasada Rao will also come. What more do you want? Out of contest I have told.

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, ముఖ్యమంత్రిగారినే లెక్కచెయ్యకుంటే మీరేంది సార్. ఇంత పెద్ద ముఖ్యమంత్రిగారినే వాళ్ళు లెక్క చేయకుంటిరి.

(అంతరాయం)

MR CHAIRMAN: I represent this House.

(అంతరాయం)

శ్రీమతి పమిడి శమంతకమణిః చైర్మన్‌గారిని ఆ మాట మాట్లాడడం బాగాలేదు.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్యః మేము మొత్తుకుంటున్నాము కదా. సార్, ఈ అరుపులు, కేకలేంటి?

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్ః రామచంద్రయ్యగారూ, ఇదేం బాగాలేదండి. I am the Head of this House. I am representing this House.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్యః మేము డిస్‌రెస్పెక్ట్‌గా మాట్లాడడం లేదు. ముఖ్యమంత్రిగారు పాపం అంత కష్టపడుతున్నా కూడా ఆయన తేలేకపోతున్నారని అన్నాము.

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్ః మీరేదో జనరల్‌గా చెప్పారు.

శ్రీ జూపూడి ప్రభాకరరావుః సార్, మా రోల్ అంతా మీరు ప్లే చేయకండి. మాకు కొంచెం అవకాశమివ్వండి.

మిస్టర్ ఛైర్మన్: రామచంద్రయ్యగారు ఉద్దేశపూర్వకంగా చెప్పలేదు.

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకరరావు: ఈ రాష్ట్రం మొత్తానికి బాధ ఉంది. దీనిని ఎవరూ కాదనరు. రామచంద్రయ్యగారికి ఎంత బాధ ఉందో, మిగిలిన ప్రజలందరికీ అంతే బాధ ఉంది. At the same time, ముఖ్యమంత్రిగారు ప్రెస్‌మీట్ పెట్టి "మా రెక్కలు విరిచేశారు. ఎగరలేకుండా చేస్తున్నారు. దీనికన్నా దుఃఖం, తిరుగుబాటు అనేది ఏది ఉండకపోవచ్చు. ప్రధానమంత్రిగారు కానీ, ప్రభుత్వం కానీ అందరూ తెలుసుకోమని కోరుతున్నాం" అన్నారు.

(అంతరాయం)

శ్రీ ఎం.సుధాకర్‌బాబు: సాయంత్రం సమావేశం పెట్టండి.

(అంతరాయం)

శ్రీ బి.చెంగల్‌రాయుడు: స్టేట్‌మెంట్ ఇస్తే సరిపోతుందా?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: చెంగల్‌రాయుడుగారూ, ప్రతిసారీ లేచి నిలబడితే ఏం లాభం? లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడతారు.

శ్రీ యనమల రామకృష్ణుడు: ఎల్.ఓ.పిగారు అన్నింటినీ బాగానే ప్రజెంట్ చేశారు కానీ ఛైర్‌ను ద్దేశించి మాట్లాడుతూ - మీరెంత అనడం మంచిది కాదు అధ్యక్షా. దానిని విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ సి.రామచంద్రయ్య: నేను అలా అనలేదు. You kindly go through the records. I have never uttered such kind of words. సార్, ముఖ్యమంత్రిగారినే వాళ్ళు లెక్కపెట్టలేదు. ఇంక మీరు పోయినా ఏం ప్రయోజనమన్నాను అంతే.

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్యగారు జనరల్‌గా చెప్పారు కానీ ఇంటెన్షనల్‌గా చెప్పలేదు.

SRI B.CHENGAL RAYUDU : The Chairman is the Boss of this House.

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, మీరు కావాలంటే రికార్డు వెరిఫై చేయండి.

MR. CHAIRMAN: It has gone on record. It is not with any intention. జనరల్‌గా అన్నారు. Out of anxiety on the issue made him to speak like that.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, మీది చాలా పెద్ద మనసు. గౌరవంగా తిట్టారు.

శ్రీ సి.రామచంద్రయ్యః చివరికి నేను చెప్పందేదో చెప్పినట్లు. ఏంటి సార్ ఇది? ఈ లెక్చర్ ఏంటి సార్? మీ ఉదారతకు నేను నమస్కారం చేస్తున్నాను. కానీ ఇది అవసరంలేదు సార్ ఇక్కడ. ఆ ఉదారత అవసరం లేదు నాకు. నేను అనలేదు ఆ మాటలు.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ః రామచంద్రయ్యగారూ, నేను ఇమ్మీడియట్‌గా రియాక్ట్ అయ్యాను. అదికాదండి. ఇది పడవ ప్రయాణం. గాలి వానలో, వరదనీటిలో అయినా పడవ ప్రయాణం.

శ్రీ యనమల రామకృష్ణుడుః ఎల్.ఓ.పిగారు ఎప్పుడూ అటువంటి మాటలు మాట్లాడరు. మరి ఇప్పుడు ఎందుకోకానీ కొద్దిగా ఎమోషనల్‌గా పోయి ముఖ్యమంత్రిగారినే లెక్కచెయ్యలేదు, మిమ్మల్నెక్కడ లెక్కచేస్తారన్నారు. ముఖ్యమంత్రిగారంటే రాజకీయ వ్యక్తి. కానీ ఛైర్మన్‌గారు, స్పీకర్‌గారు సభమొత్తాన్ని నడిపేవ్యక్తులు. అందుచేత వారిని కించపరిచే విధంగా మాట్లాడడం మంచిది కాదు.

SRI C.RAMACHANDRAIAH: Sir, Chief Minister is the person who enjoys lakhs of people support and confidence. ముఖ్యమంత్రిగారు మామూలు మనిషికాదు.

శ్రీ యనమల రామకృష్ణుడుః ఎందుకైనా మంచిది , the words, which you have spoken about the Chairman should be withdrawn.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్యః మీరు విత్‌డ్రా చేసుకోమంటే చేసుకుంటాను. నేను అనలేదూ అంటే దానికొక ఉదారత. నేను ఆ అర్థంతో వాడలేదు.

(అంతరాయం)

డా. కామినేని శ్రీనివాస్ః ముఖ్యమంత్రిగారినే లెక్కచెయ్యలేదు. మిమ్మల్నెవరు లెక్కచేస్తారన్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః అది ఆయన జనరల్‌గా అన్నారులెండి. He knows the conventions. He was the Chairman of the Standing Committees in the Parliament. He also worked under 32 M.Ps.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః 7.3.2015వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్‌గారు చేసినటువంటి ప్రసంగానికి ........

SRI C.RAMACHANDRAIAH: Sir, We are extremely sorry Sir. సార్ ఇది మంచిది కాదు.

(ఈ దశలో గౌరవ సభ్యులు సర్వశ్రీ సి.రామచంద్రయ్య, బి. చెంగల్‌రాయుడు, మహ్మద్ జానీ, ఆదిరెడ్డి అప్పారావు, పీరుకట్ల విశ్వప్రసాదరావు, ఎం.సుధాకర్ బాబు తదితరులు తమ తమ స్థానాల్లో లేచి నిలబడ్డారు)

(అంతరాయం)

(గౌరవ సభ్యులు సర్వశ్రీ సి.రామచంద్రయ్య, బి.చెంగల్‌రాయుడు, ఎం.సుధాకర్‌బాబు తదితరులు "ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలి" అనే ప్లకార్డులను, గౌరవ సభ్యులు శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు "ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజి అమలుచేయాలి" అనే ప్లకార్డును, గౌరవ సభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు "ఏ.పికి ప్రత్యేక హోదా, సీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి – సిపిఐ" అనే ప్లకార్డును ప్రదర్శించసాగారు)

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః గవర్నర్‌గారు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేయడానికి అవకాశమిచ్చినందుకు ................

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య ః సార్, ఇంత సిన్సియర్ రిక్వెస్ట్‌ను కూడా కన్సిడర్ చేయనందుకు మేము ఈ దినం చాలా బాధపడుతున్నాము. I am sorry Sir. We will be constrained to come to the Well.

(అంతరాయం)

MR. CHAIRMAN : The Government also agreed for that.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య ః మేము వినలేకుండా ఉండే పరిస్థితి వస్తోంది.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, వారెంతసేపు మాట్లాడినా మేము సహకరించాము. మాకూ సహకరించి మాట్లాడే అవకాశమివ్వాలి కదా.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, మేము ఇంత రిక్వెస్ట్ చేశాము. రాజకీయపార్టీలు చెప్తున్నాయి. మేము వాళ్ళనేమైనా నిందిస్తున్నామా? నిందించేటటువంటి కార్యక్రమం ఏమైనా ఉందా? మాకేమీ లేదు. ఒక్క పదం పొరపాటుగా వచ్చినా తీసెయ్యండి.

(అంతరాయం)

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, రాజకుమారిగారు గవర్నర్‌గారి ప్రసంగం గురించి చేసిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, ఈ రకమైన పద్ధతి డెవలప్ అయితే మంచిది కాదు.

(అంతరాయం)

శ్రీమతి పమిడి శమంతకమణి : ఈనాటి నవ్యాంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం చేసిన, చేయబోతున్న అభివృద్ధి పథకాల గురించి, ఆలోచించే విధివిధానాల గురించి, తొమ్మిదినెలల కాలంలోని ప్రణాళికలను, చేసిన సంక్షేమ పథకాల గురించి గవర్నర్‌గారి ఉపన్యాసంలో ఉంది.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, ఇది మంచిది కాదు. ఇప్పుడొక మెంబర్ అన్నారు బెంచీలమీద నిలబడినారని. మేము అంతదాకా పోదలచుకోలేదు.

(అంతరాయం)

శ్రీమతి పమిడి శమంతకమణి : అనేక అంశాలు, ప్రభుత్వం చేపట్టే పథకాల గురించి వివరించడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ బి.చెంగల్‌రాయుడు : అసలు సబ్జెక్టే లేదు. మళ్ళీ సెకండరీ ఏమిటి? Where is the proposal? There is no proposal. రాజకుమారిగారు ప్రతిపాదించాలి కదా? ప్రతిపాదిస్తేనే కదా మీరు చెప్పేది.

శ్రీ సి.రామచంద్రయ్య: రాజకుమారిగారిని ప్రతిపాదించనియ్యమ్మా.

(అంతరాయం)

శ్రీమతి పమిడి శమంతకమణి : మేమంతా  ఎం.ఎల్.సిలము కాదా?

(అంతరాయం)

శ్రీ బి.చెంగల్‌రాయుడు : మీరు ఎం. ఎల్.సినే. ప్రతిపాదించండి.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య: పద్ధతిగా మాట్లాడితే మాట్లాడతాము. మీరు ఏదంటే అది మాట్లాడితే ఎక్కడ మాట్లాడతాం మేము.

(అంతరాయం)

శ్రీమతి పమిడి శమంతకమణి : పద్ధతి ఏముంది? పద్ధతి ఏమీ లేదు. మీరు మాట్లాడినది పద్ధతికాదు. మేము అలా మాట్లాడడంలేదు.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్య : మా బలహీనత అది. మీరు ఏదంటే అది మాట్లాడచ్చు. మేము మాట్లాడలేం.

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్యగారూ, రిప్లై టు ది గవర్నర్ అడ్రస్ ఉన్నది. You give amendments upto 2-00 p.m. today. I have already announced to the House that the Amendments can be given up to 2-00 p.m today. That the reply by the Chief Minister will be completed by tomorrow.

MR C. RAMACHANDRAIAH : Sir, the Secretariat will take care of the Amendments. సెక్రటరీగారు తీసుకుంటారు ప్రాసెస్ చేస్తారు అవి.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : సార్, ఇప్పటికైనా మాట్లాడవచ్చా? పాపం వాళ్ళు ప్లకార్డులు పట్టుకుని ఉన్నారు. చేతులు నెప్పులు పుడతాయి.

శ్రీ సి.రామచంద్రయ్య: వద్దులేమ్మా. అంత బలహీనంగా లేము. అమ్మా, పార్లమెంట్‌లోనే మీ వాళ్ళందరూ బయటికొస్తే మా వాళ్ళు గంటలు, గంటలు పట్టుకున్నారు. మేమింకా డీసెంట్‌గానే ఉన్నాము.

(అంతరాయం)

మ. **12.30**

శ్రీ ఎం.సుధాకర్ బాబు (శాసనసభ నియోజకవర్గం): ప్రాణం పోయినా మాట మీద నిలబడేవాళ్లం మేము. అవసరానికి తగినట్లు రంగులు మార్చే ఊసరవెల్లి లాంటి పార్టీ మీది.

(అంతరాయం)

శ్రీ రావెల కిషోర్ బాబుః అధ్యక్షా, నేను పార్లమెంటులో లోక్‌సభ స్పీకర్ వద్ద అంతరంగిక అధికారిగా పనిచేసినప్పుడు శ్రీ రామచంద్రయ్యగారు గౌరవ రాజ్యసభ సభ్యులుగా పనిచేశారు.

శ్రీ సి. రామచంద్రయ్యః సార్ మాకు ఆ సర్టిఫికేట్లు ఏమీ ఇప్పుడు వద్దు. Now, we are protesting Sir.

(సర్వశ్రీ సి.రామచంద్రయ్య, బి.చెంగల్‌రాయుడు, ఎం.సుధాకర్‌బాబు తదితరులు "ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలి" అనే ప్లకార్డును, గౌరవ సభ్యులు శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు "ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజి అమలుచేయాలి" అనే ప్లకార్డును, గౌరవ సభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు "ఏ.పికి ప్రత్యేక హోదా, సీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి – సిపిఐ" అనే ప్లకార్డును పట్టుకుని వెల్‌వద్దకు వచ్చి తమ నిరసన వ్యక్తం చేయసాగారు)

(గౌరవ సభ్యులు సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, చడిపిరాళ్ళ నారాయణరెడ్డి వెల్‌వద్దకు వచ్చి నిలబడ్డారు)

(గౌరవ సభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీమతి పమిడి శమంతకమణి తమ తమ స్థానాలలో లేచి నిలబడ్డారు)

(అంతరాయం)

శ్రీ రావెల కిషోర్ బాబుః శ్రీ రామచంద్రయ్య గారూ, గౌరవ ముఖ్యమంత్రి గారిని తక్కువ చేసి మాట్లాడడం మంచి పద్ధతి కాదు. ఎందుకంటే ముఖ్యమంత్రి గారి నాయకత్వం మీద, దీక్షత మీద పూర్తి విశ్వాసం ఉంది.

శ్రీ సి. రామచంద్రయ్యః ఉత్తరాంధ్ర జిల్లాలను కాపాడండి.

(అంతరాయం)

శ్రీ రావెల కిషోర్ బాబుః ఈ రాష్ట్రానికి దశ, దిశ నిర్దేశించి, రాష్ట్రాన్ని నిర్మించగలిగే శక్తి, సామర్థ్యం వారికి ఉంది. వారికి నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రజలందరూ కూడా వారి మీద విశ్వాసం ఉంచారు.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్యః సార్ ప్రస్తుత విషయం గురించి మాట్లాడమనండి.

(అంతరాయం)

శ్రీ పి.జె చంద్రశేఖర్: సార్, ఇది అవిశ్వాసం మీద చర్చ కాదు.

(అంతరాయం)

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10-00 a.m. on Wednesday, the 11th March, 2015.

(Then, the House adjourned at 12-33 p.m.)

* * *